## జిల్లా విద్యా శాఖాధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టిన రాధాకిషన్

**మెదక్ అర్బన్, ఫిబ్రవరి25 ప్రభాతవార్త:** జిల్లా విద్యా శాఖాధికారిగా డాక్టర్ రాధాకిషన్ శనివారం పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజర్షిషాను మర్యాద పూర్వకంగా కలిసి బొకేను అంద జేశారు. వీరు హైదరాబాద్‌లోని రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థలో ప్రొఫెసర్‌గా విధు లు నిర్వహిస్తూ నూతన జిల్లాలు ఏర్పడిన తరువాత అక్టోబర్ 2016 నుండి సిరిసిల్ల జిల్లా విద్యా శాఖాధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిం చారు. ఇక్కడ పని చేస్తున్న రమేష్ కుమార్ బదిలీపై జిల్లా విద్యా శాఖాధికారిగా సిరిసిల్లకు బదిలీ అయ్యారు.



కలెక్టర్ హరీష్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న జిల్లా విద్యా శాఖాధికారి రాధాకిషన్



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## మైనార్టీల అభివృద్ధికి పాటుపడని తంజీంను వెంటనే రద్దు చేయాలి

### పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** మైనార్టీల అభివృద్ధికి పాటుపడని తంజీంను వెంటనే రద్దు చేయాలని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. శనివారం అయన సిద్దిపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఇటీవల మైనారిటీలు స్వ యం ఉపాధి కోసం బ్యాంకు రుణాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు ప్రకటించారని దీంతో ముస్లిం సోదరులు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. దరఖాస్తు చేసుకొని నెలలు గడుస్తున్న కనీసం పట్టించుకునే వారే లేదన్నారు. ముస్లింలకు అండగా ఉంటామని చెబుతున్న తంజీం నాయకులు పట్టించుకోవడం లేదన్నారు. తంజీమ్ సొసైటీ ఏర్పడిన నాటి నుంచి ముస్లింలకు చేసిందేమిలేదని కేవలం సొసైటీ నాయకులు అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. బిఆర్ఎస్ నాయ కులకు చిత్తశుద్ధి ఉంటే దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ రుణాలు అందించాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు గయాజుద్దీన్, హస్రుద్దీన్, ప్రేమ్‌కుమార్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో సిద్దిపేటను అగ్రస్థానంలో నిలపాలి

### మంత్రి తన్నీరు హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
పదో తరగతి ఫలితాల్లో సిద్దిపేట జిల్లాను మరో మారు అగ్రస్థానంలో నిలుపాలని..10/10 జీపీఏ సాధించే ప్రతి విద్యార్థికి రూ. 10 వేల నగదు బహుమతిగా అందిస్తానని రాష్ట్ర అర్థిక, అరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు తెలిపారు. శనివారం పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రధా నోపాధ్యాయులు, ఎంఈవోలు, డీఈవో అయన టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత యేడాది స్ఫూర్తితో విద్యార్థులు తమ మేథస్సుకు పదును పెట్టాలన్నారు. ఈ యేడు తానే స్వయంగా లక్షలాది రూపాయాలు వెచ్చించి పదో తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం డిజిటల్ కంటెంట్ రూపొందించి జిల్లాలోని విద్యార్థులకు అందజేసినట్లు తెలిపారు. డిజిటల్ కంటెంట్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడు తున్నాయని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదో తరగతి పిల్లలను మా పిల్లలుగా ప్రభుత్వం విద్యా బోధన చేయడంతో పాటు ప్రత్యేక తరగతులు ప్రతి రోజు సాయంత్రం అల్పాహారం అందించడం జరుగుతుందన్నారు. పిల్లల భవిష్యత్ మీ చేతుల్లోనే ఉందని.. టీవీలు, సెల్ ఫోన్‌లు బంద్ చేయించి శ్రద్దగా ఇంటి వద్ద చదివించే బాధ్యత తల్లిదండ్రులదేనని తెలిపారు. ప్రతి 10 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడిని ఎంపిక చేశామని.. అ ఉపాధ్యాయుడు ప్రతి రోజు ఇంటికి వెళ్లి పిల్లలను చదివించే బాధ్యత తీసుకుంటున్నారని పేర్కొన్నారు. పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. సిఎం కెసిఅర్ జిల్లా సిద్దిపేట అన్నింటా అదర్శంగా నిలుస్తుందని..ఇదే తరహాలో పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అగ్రస్థానంలో నిలుపాలని అకాంక్షించారు.

## మన ఊరు మన బడి పనులను త్వరగా పూర్తి చేయాలి : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎ.శరత్

**సంగారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:**
మన ఊరు మన బడి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ సంబందిత అధికారులను ఆదేశించారు. శనివారం సంగారెడ్డిలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సంబందిత ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 31లోగా మన ఊరు మన బడి పనులన్ని ఈజిఎస్‌తో సహ పనులను పూర్తి చేయాలని అదేశించారు. నాణ్యతలోపం లేకుండా పనులు జరిగేలా ఎఇ,డిఇలు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిం చాలన్నారు. కొన్ని మండలాలలో పనుల పురోగతి నిర్ధేశించిన లక్ష్యమ మేరకు లేకపోవడం పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. లక్ష్యాల మేరకు పనులు చేస్తున్న ఈఈ,డిఈ,ఎఇలను కలెక్టర్ అభినందించారు. జరిగిన పనులకు సంబందించి ఎప్పటికప్పుడు ఎఫ్‌టిఓలను అప్‌లోడ్ చేయాలని సూచించారు.పాఠశాలలకు వేస్తున్న పెయింటింగ్ క్వాలిటి బాగుండాలన్నారు. సమావేశంలో ఆదనపు కలెక్టర్ వీరారెడ్డి,డిఇఓ రాజేష్,డిఇలు,ఎఇలు ఏజెన్సి ప్రతినిధులు పాల్గోన్నారు.

### బిటి వెన్యూవల్ పనులు వెంటనే ప్రారంభించాలి

జిల్లాలో బి.టి.రోడ్డు రెన్యూవల్ పనులు వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులకు,కాంట్రాక్టర్లకు సూచించారు శినివారం కలెక్టర్ గ్రీవెన్స్ హాల్లో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ టెండర్లు పూర్తి అయిన వాటికి వెంటనే పనులు ప్రారంభించాలన్నారు.పేమెంట్‌కు ఏలాంటి సమస్యలు లేకుండా చూస్తామని అన్నారు.సమావేశంలో ఎస్ ఇ.వసంత్‌నాయక్, ఈఈ,డిఇఇ,ఎఈలు,కాంట్రాక్టర్లు పాల్గోన్నారు.

## పేద ప్రజలకు పెద్దన్న ముఖ్యమంత్రి కేసిఆర్

**సదాశివపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అత్యున్నతమైన పథకం కళ్యాణలక్ష్మి, షాది ముభారక్‌ల చెక్కుల పంపిణి కార్యక్రమాన్ని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఐబిలో మండలానికి చెందిన 15మంది, పట్టణానికి చెందిన 9 మొత్తం 24లక్షల 2వేల 784రూపాయల చెక్కులను మున్సిపల్ వైస్ చైర్మన్ చింతగోపాల్, ఎంపిపి తొంట యాదమ్మ కృష్ణయ్యతో కలిసి లబ్దిదారులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా చింత గోపాల్ మాట్లాడుతూ పేద ప్రజలకు పెద్దన్నలాగా పెళ్ళిలకు అయ్యే ఖర్చులో నిమిత్తం కొంత భారమైన మన ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి, రైతు బంధు అధ్యక్షులు పట్లోళ్ళ అమరేందర్‌రెడ్డి, సోసైటి చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, చింత సాయి, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు చీలమల్లన్న, పెద్దగొల్ల ఆంజనేయులు, ఆర్ఐ గణేష్, ఎంపిటిసిలు సుధాకర్, మాధవరెడ్డి, కౌన్సిలర్ ఇంద్రమోహన్‌గౌడ్, కళింఫటేల్, సత్యంగౌడ్, సర్పంచులు అశోక్, శేఖర్, నాగేష్‌కుమార్, దాసు, రమేష్, సలావుద్దిన్, సిద్దన్న, విజయభాస్కర్‌రెడ్డి, చోటుమియా, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేస్తున్న దృశ్యం

# అంతా వృధా..

# భక్తులకు తప్పని వ్యధ

### పనుల పేరుతో శాఖల వారీగా పంపకాలు

**పాపన్నపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాత జాతర నిర్వాహణకు వచ్చిన కోట్ల రూపాయలను శాఖల వారిగా అధికారులు పంచుకుంటున్నారు కాని భక్తులకు కల్పించే సౌకర్యాల కల్పనలో పూర్తిగా విఫలమయ్యారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. తెఉలంగాణే తలమానికంగా ఉన్న ఏడుపాయల వనదుర్గా మాత జాతరకు ఈ ఏడు ఎన్నడూ లేని విధంగా ఆయా ప్రాంతాల నుంచి భక్తలు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి అమ్మ వారి దర్శనం చేసుకున్నా సౌకర్యాలేమితో ఇబ్బందులు పడక తప్పలేదు. గత పాలకుల హయాంలో జాతర నిర్వహణకు నిధులు విడుకల కాకున్నా భక్తులకు సౌకర్యాల కల్పనలో అధికారులు సఫలీకృతులయ్యారు. కాని తెలంగాణ ఏర్పాడ్డాక టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ఏడు కోట్ల రూపాయాలు జాతరకు కేటాయిస్తున్నా భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో మాత్రం అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. ఈ ఏడు జాతరకు ప్రభుత్వం ప్రత్యేకంగా 2 కోట్ల రూపాయలను విడుదల చేసిన విషయం పాఠకులకు విధితమే. పుణ్యక్షేత్రాలకు వచ్చే భక్తుల కోసం శాశ్వత నిర్మాణ పనుల కోసం ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నా శాశ్వత పనులు చేపట్టకుండా తాత్కాలిక పనులతో పనులు కానిస్తున్నారు. తాగునీటి, విద్యుత్, రోడ్డు భవనాలు, పంచాయితీరాజ్, మత్స్య శాఖ, అగ్నిమాపక, దేవాదాయ ధర్మాదాయ శాఖల అధికారులు పెద్ద మొత్తంలో పనులు చేపట్టి పెద్ద మొత్తంలో నిధులు దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలు మెండుగా ఉన్నాయి.



జాతరలో భక్తుల దృశ్యం (ఫైల్)

### వృధా ఖర్చులు.. కానరాని పనులు

జాతర సమయంలో ప్రతి సారి ఆలయ పరిసరాల్లో శాశ్వత పనులు చేపట్టాల్సిన అవసరం ఉన్నా రోడ్డు భవనాల శాఖ అధికారులు తమకు అప్పగించిన భారీ కేడ్ల ఏర్పాటు ప్రతి ఏడు అద్దెకు కట్టెలను తీసుకువచ్చి కట్టెల ద్వార బారీ కేడ్లను ఏర్పాటు చేసి ఉత్సవాల అనంతరం తొలగించి లక్షలాది రూపాయల మేర నిధులను దుర్వినియోగం చేస్తున్నారు. గత 7 సంవత్సరాలుగా ఆ శాఖకు చెల్లించిన సొమ్ముతో శాశ్వతంగా బారికేడ్ల ఏర్పాటు కోసం గ్రిల్స్‌తో పనులు పూర్తి చేసుకునే అవకాశాలు ఉన్నా కట్టెలతో పనులు చేయడం ఏమిటని భక్తులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

### పనులు అలా.. చెల్లింపులు ఇలా..

జారత నిర్వాహణ సమయంలో విద్యుత్, తాగునీటి శాఖల అధికారులు చేపడుతున్న పనులు కేవలం నిధులను స్వాహా చేయడానికే విధులు నిర్వహిస్తున్నట్లుగా ఉంది అధికారుల తీరు. జాతర ఉత్సవాలు ప్రతి సారి కొనసాగుతాయని తెలిసినా శాశ్వత పనులు చేయకుండా ఆయా శాఖల అధికారులు బినామీలతో పనులు చేయించి లక్షలాది రూపాయలను దండుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గత 4 సంవత్సరాల క్రితం తాగునీటి కోసం పైపులు బిగించి కుళాయిలను ఏర్పాటు చేశారు. జాతర సమయంలో కుళాయిలకు నల్లాలు బిగించి జాతర ముగిసిన వెంటనే తొలగిస్తూ ఉంటారు. అయితే తొలగించిన నల్లాలను భద్రపర్చి వచ్చే సారి జాతరలో వాటిని బిగించాల్సిన అవసరం ఉన్నా అధికారులు మాత్రం ప్రతి సారి జాతరలో నల్లాకు మోటారు బిగించినట్లు బిల్లులు సమర్పించి నిధులను తమ జేబుల్లోకి చేర్చుకుంటున్నారు. గత ఏడు సంవత్సరాలుగా ఈ శాఖలకు సుమారుగా కోటి రూపాయల వరకు జరిగినట్లు తెలుస్తోంది.

### సిసి ఆదాయం

జాతరకు లక్షలాదిగా భక్తులు ఆయా ప్రాంతాల నుంచి వస్తూ ఉంటారు. అయితే నేరాల నియంత్రణతో పాటు గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్న తలంపుతో జాతర పరిసర ప్రాంతాల్లో సుమారు 80 వరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తూ ఉంటారు. అయితే సీసీ కెమెరాలు ఒక మారు కొనుగోలు చేసి జారతలో ఏర్పాటు చేస్తే సరిపోతుంది, కాని అధికారులు అలా కాకుండా సీసీ కెమెరాల ఏర్పాటు కోసం లక్షల రూపాయల మేర నిధులు వెచ్చించినట్లు ప్రతిపా దనలు సిద్ధం చేసి ఆదాయ వనరులుగా మార్చుకుం టున్నారు.

### గతంలో శాఖల వారీగా చెలింపులు ఇలా...

గత సంవత్సరం క్రితం జాతర నిర్వహణ కోసం ప్రభుత్వం కేటాయించిన ప్రత్యేక నిధులు శాఖల వారిగా ఇలా ఉన్నాయి. తాగునీటి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులకు సుమారు 15లక్షలు, రోడ్డు భవనాల శాఖకు సుమారుగా 8 లక్షలు, దేవాదాయ ధర్మాదాయ శాఖకు సుమారు 25 లక్షలు, పంచాయితీ రాజ్ శాఖకు 5 లక్షలు, రోడ్డు రావాణా సంస్థకు 3 లక్షలు, అగ్నిమాపక శాఖకు 2 లక్షలు, సాగునీటి పారుదల శాఖకు 5 లక్షలు, వైద్య ఆరోగ్య శాఖకు 3 లక్షలు, మత్స్యశాఖకు 5 లక్షల చొప్పున చెల్లింపు జరిగినట్లు విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనా సంబంధిత అధికారులు నిధులను సక్రమంగా ఉపయోగిస్తే ఈ పాటికే భక్తులకు కొంత మేరనైనా శాశ్వత పనులు జరిగి ఉండేవని భక్తులు సూచిస్తున్నారు.

### లెక్కింపులో సిబ్బంది చేతివాటం

ఆలయంలోని హుండీ లెక్కింపు కార్యక్రమంలో తాత్కాలిక సిబ్బంది చేతి వాటం ప్రదర్శించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెలితే... మహాశివరాత్రి జాతర ఉత్సవాల్లో ముగిసిన తర్వాత హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించగా దేవాదాయ ధర్మదాయ శాఖల సూపరిండెంట్, ఇన్స్‌పెక్టర్‌ల పర్యవేక్షణలో లెక్కింపు కార్యక్రమం చేపట్టగా ఆలయ తాత్కాలిక సిబ్బంది చేతి వాటంతో 5 వందల నోట్ల కట్టను తస్కరించి నోట్ల కట్టలను లెక్కింపు చేసే యంత్రం ఖాళీ డబ్బాలో వేసుకుని వెళుతుండగా కొందరు గుర్తించడంతో తస్కరించిన డబ్బులు తిరిగితీసుకుని సదరు వ్యక్తిని విధులకు హాజరుకావద్దని పాలక మండలి చైర్మన్ బాలాగౌడ్ ఆదేశించడంతో సదరు వ్యక్తి గత రెండు రోజులుగా విధులకు సైతం రావడం లేదని సమాచారం. గతంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహిస్తున్న తరుణంలో పోలీసు బందోబస్తుతో పాటు సీసీ కెమెరాల నిఘా మధ్య హుండీ లెక్కింపు చేపట్టేవారు, కాని ఈ మధ్య వెబ్ కెమెరాను ఏర్పాటు చేసి లెక్కింపు చేపట్టడం వెనుక అంతర్యామేమిటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఏదేమైనా హుండీ లెక్కింపులో చేతివాటం చూయించిన వ్యక్తిపై తూతూ మంత్రంగా చర్యలు చేపట్టి దొంగలకు సద్దులు కట్టిన తీరులా తిరిగి వారినే విధుల్లోకి తీసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం.

### ఆలయ ఇఓ వివరణ

హుండీ లెక్కింపులో చేతివాటం ప్రదర్శన విషయాన్ని ఆలయ కమిటి చైర్మన్ బాలాగౌడ్ దృష్టికి ప్రభాతవార్త తీసుకుపోగా నోట్ల కట్టను తస్కరించి వెళుతుండగా గుర్తించడంతో సదరు తాత్కలిక సిబ్బందిపై చర్యలు తీసుకుని విధులకు కావద్దని ఆదేశించినట్లు తెలిపారు.

## 26 కిలోల గంజాయి పట్టివేత

### - కారులో తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్
### - రిమాండ్‌కు తరలింపు : సీఐ చంద్రశేఖర్‌రెడ్డి

**రామాయంపేట మున్సిపాలిటీ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :**
రామాయంపేట మండల కేంద్రంలో ఒక కారులో దొంగతనంగా తరలిస్తున్న 26 కిలోల ఎండు గంజాయిని రామాయంపేట పోలీసులు పట్టుకున్నారు. స్థానిక సీఐ చంద్రశేఖర్‌రెడ్డి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. తమ ఎస్ఐ రంజిత్‌కు వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు పట్టణంలోని ధర్మారం క్రాస్‌రోడ్డు వద్ద వాహనాలు తనిఖీలలో భాగంగా టీఎస్ 10 ఈఏ 5096 నంబరు గల కారును ఆపి తనిఖీ చేయగా అందులో పవర్ రాజు, సర్దార్ అనే వ్యక్తులు తరలిస్తున్న ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఒక ప్యాకెట్‌లో 2 కిలోల చొప్పున 13 ప్యాకెట్‌లలో మొత్తం 26 కిలోల ఎండు గంజాయిని వీరిరువురు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్నవరం నుండి రామాయంపేట మీదుగా సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రాంతానికి అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు. గంజాయితో పాటు గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని స్థానిక తహాశీల్దార్ సమక్షములో పంచనామా నిర్వహించి, నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. గంజాయి పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐ రంజిత్, మరియు పోలీసు సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ-2 రాంచంద్రనాయక్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



గంజాయిని తరలిస్తున్న వ్యక్తులను పట్టుకున్న పోలీసులు

## మెదక్ నుండి మిర్జాపల్లి వరకు రైల్వే లైన్ పొడిగించాలి

### -మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి

**మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి25 ప్రభాతవార్త:**
మెదక్ నుండి మిర్జాపల్లి వరు రైల్వే లైన్ పొడగించేలా మెదక్ ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిలు కృషి చేయాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి అన్నారు. ఆయన శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పట్టణాలు అభివృద్ధి చెందాలంటే రవాణా సౌకర్యం చాలా అవసరమని అన్నారు. మెదక్‌కు రైల్వే లైన్ నిర్మాణానికి 2004 నుండి 2009 వరకు మెదక్ ఎమ్మెల్యేగా ప్రాతినిథ్యం వహించిన తనతో పాటు ఎంపీగా ఉన్న ఆలె నరేంద్ర కూడా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. రైల్వే లైన్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం అయ్యే ఖర్చులో 50 శాతం భరించడంతో అక్కన్నపేట నుండి మెదక్ వరకు రైల్వే లైన్ నిర్మాణం జరిగిం దన్నారు. కాగా తమవంతు కృషిగా మెదక్ ఎంపీ, ఎమ్మెల్యేలు మెదక్ నుండి మిర్జాపల్లి వరకు రైల్వేలైన్ పొడగింపుకు కృషి చేయాలని ఆయన అన్నారు.

## ప్రాజెక్టు పనులను ఆపాలని చూస్తున్నారు

### త్వరలోనే సిఎం చేతుల మీదుగా ప్రాజెక్టును ప్రారంభిస్తాం
### - రాష్ట్ర ఆర్థిక,ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు

**హుస్నాబాద్,ఫిబ్రవరి25,ప్రభాతవార్త**
తల్లిపాలు తాగి రొమ్మును గుద్దేవారే గౌరవెల్లి ప్రాజెక్టును ఆపాలని చూస్తున్నారని మంత్రి హరీష్‌రావు అన్నారు. శనివారం రోజున హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటి నూతన చైర్మెన్,పాలకవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మంత్రి హరీష్‌రావు,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయిన్‌పల్లి వినోద్‌కుమాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలోని మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన ప్రమాణస్వీకారంలో మార్కెట్ చైర్మెన్‌గా ఎడబోయిన రజితతిరుపతిరెడ్డి,వైస్ చైర్మెన్‌గా రజితకృష్ణమాచారిలతో పాటు పాలకవర్గాన్ని ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌తో కలసి మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టును భూనిర్వాసితుల సహాయంతోనే వచ్చే 45 రోజుల్లో ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా పనులు పూర్తిచేసి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ప్రాజెక్టును ప్రారంభించితీరుతామని స్పష్టం చేశారు. ప్రాజెక్టులో మిగిలిన 10కిలోమీటర్ల పనిలో 9.7 కిలోమీటర్ల పని ఇదివరకే పూర్త యిందని,ఇంకో 300ల మీటర్ల పనిమాత్రమే మిగిలుం దన్నారు. ఎమ్మెల్యే సతీష్‌కుమార్ సూచనల మేరకు గౌరవెల్లి ప్రాజెక్టులో భూములు కోల్పోయిన నిర్వాసితులకు పూర్తి స్థాయి పరిహారం అందించేందుకు రూ 86లక్షల 97 కోట్ల రూపాయలు అదనంగా నిధులు మంజూరు చేసిన విషయా న్ని గుర్తుచేశారు.రాష్ట్రంలోని పథకాన్ని కాపీ కొట్టాలని చూసిన కేంద్రం పిఎం కిసాన్‌నిధి పేరుతో 2019లో 1.74లక్షల మందికి ఇచ్చి ప్రస్తుతం 1.39లక్షల మందికి కుదించిందన్నారు.మోడీ ప్రభుత్వం కోతల ప్రభుత్వమని విమర్శించారు.బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను కడుపులో పెట్టుకుని చూసుకుంటుం దన్నారు. హుస్నాబాద్ ప్రాంతం 2014తో పోలిస్తే ఎంత అభివృద్ధి జరిగిందో కనిపిస్తుందన్నారు.హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ నాయకత్వంలో హుస్నాబాద్‌కు ఆర్డీవో, ఏసిపి,100 పడకల ఆసుపత్రి,ఎంవిఐ,ఫైర్‌తో పాటు మరోన్నో కార్యాయాలు వచ్చాయని గుర్తుచేశారు. అంతేకాకుండా మాతశిశు ఆసుపత్రిని కూడా మంజూరు చేసుకున్నా మన్నారు. త్వరలోనే ఇంటి అడుగు స్థలం ఉన్నవారికి ఇళ్లు కట్టుకునేందుకు నిధులు మంజూరు చేస్తామని,బిడ్డ పుట్టగానే కేసీఆర్ కిట్ ఇస్తున్నట్లు గానే బిడ్డలు బలంగా ఉండాలనే ఉద్దేశంతో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ ప్రవేశపెట్టి గర్భవతులకు పౌష్టికాహారం అందిచనున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే సతీష్‌కుమార్, సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మెన్ రోజాశర్మ,వైస్ చైర్మెన్ రాయిరెడ్డి రాజారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెం కన్న, ఎంపిపిలు లకావత్ మానససుభాష్,మాలోతు లక్ష్మిభీలునాయక్,జడ్పిటిసి మంగ శ్రీనివాస్,కొక్కుల కీర్తి సురేష్, హుస్నాబాద్ మున్సిపల్ వైస్‌చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, నేషనల్ కోఆపరేటీవ్ డైరెక్టర్ దండుగుల రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.



మార్కెట్ కమిటి చైర్మెన్‌గా ప్రమాణస్వీకారం చేస్తున్న ఎడబోయిన రజినితిరుపతిరెడ్డి

## మరమ్మత్తుల్లో రోడ్లు.. ఇబ్బందుల్లో ప్రయాణికులు

### -టిపిసిసి సేత వై నరోత్తం

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాలకు వెళ్లే రోడ్లతో పాటు అంతర్గత రోడ్లు మరమ్మత్తు దిశలో ఉన్నాయని, ఫలితంగా ప్రయాణీకులు ప్రయాణానికి పాట్లు పడకతప్పడం లేదని టిపిసిసి సేత వై నరోత్తం ప్రభుత్వ తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని ఆయా గ్రామాలకు వెళ్లే రోడ్లను వై నరోత్తం పార్టీ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నరోత్తం మాట్లాడుతూ మండలంలోని గ్రామీణ రోడ్లను పరిశీలిస్తే ప్రయాణీకులు ఏపాటి పాట్లు పడుతున్నారో అవగతం అవుతోందన్నారు. న్యాల్‌కల్ మండలం నుంచి మండల కేంద్రమైన ఝురాసంగంకు వెళ్లే రోడ్డు పరిస్థితి మరీ దారుణంగా ఉందని, ప్రతి మాసం, పర్వదినాల్లో కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు ఝురాసంగంకు న్యాల్‌కల్ మండలం మీదుగానే వెళ్లాల్సి ఉంటుందని, రోడ్డుపై పూర్తిగా కంకర తేలిపోవడం, గోతుల పడటంతో వాహనాలపై ప్రయాణాం ప్రాణ సంకటంగా మారిందన్నారు. గతంలో మండలంలోని ముంగి గ్రామంలో రైతు వేదికను ప్రారంభించేందుకు మంత్ర తన్నీరు హరీష్‌రావు ఝురాసంగం నుంచి న్యాల్‌కల్ మండలానికి రావాల్సి ఉండగా ఝురాసంగం నుంచి న్యాల్‌కల్ మండలం 10 కిలో మీటర్ల దూరంలో ఉన్నా రోడ్డుపై ప్రయాణం భారంగా ఉండటంతో మంత్రి హరీష్‌రావును ఝురాసంగం నుంచి రాయికోడ్ మీదుగా 20 కిలో మీటర్ల మేర తిప్పి మంగికి రప్పించారంటే రోడ్డు పరిస్థితిని అర్థం చేసుకోవచ్చన్నారు. జహీరాబాద్-బీదర్ రోడ్డులోని గంగ్వార్ చౌరస్తా నుంచి హుసెల్లి వరకు రోడ్డుపూరిగా పాడయిందని, అనునిత్యం వందలాది వాహనాలు తిరిగాడే రుడ్డుకు మరమ్మత్తులు చేయించాలనే ఆలోచన అధికారులు రాకపోవడం విస్మయాన్ని కల్గిస్తోందన్నారు. గణేశ్‌పూర్ రోడ్డు గుంతమయమయిందని, మట్టితో రోడ్డును పూడ్చటంతో వాహనాల వెనుక వచ్చే వారికి ప్రాణసంకటంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాల్‌కల్ నుంచి నారాయణఖేడ్ వెళ్లే రోడ్డు గుంతలమయమయిందన్నారు.


మొక్కలను పరిశీలిస్తున్న డీఆర్డీవో శ్రీనివాస్

## మొక్కల సంరక్షణే లక్ష్యం : డీఆర్డీవో

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**

వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకోని గ్రామాలలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని డీఆర్డీవో శ్రీనివాస్ అధికారులకు సూచించారు. శనివారం మండల పరిధిలోని కోండాపూర్, సంగాయపల్లి, గవ్వలపల్లి, కోర్విపల్లి గ్రామాలలోని నర్సరీలను ఆయన పరిశీలించారు. ప్రదాన రహదారుల వెంట ఉన్న ఎండిన మొక్కలను తోలగించి, వాటి స్థానంలో నూతన మొక్కలను నాటి వాటికి ట్రీ గార్డులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మొక్కలకు సమాన దూరాన్ని నిర్దేశించి నాటాలని అన్నారు. ఆయన వెంట ఎంపీడీవో ప్రవీణ్, ఏపీవో వెంట సాయిగౌడ్, తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి


ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని సత్కరిస్తున్న కామారం ముదిరాజ్ సంఘం నాయకులు

**చిన్నశంకరంపేట,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**

బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని కామారం సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పూలపల్లి యాదగిరి తెలిపారు. శనివారం భాగ్యనగరంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిని ముదిరాజ్ సంఘం నాయకులతో కలిసి ఆమెను ఘనంగా సత్కరించారు. గ్రామానికి 40 రెండు పడక గదుల ఇళ్లలు, 80లక్షల నిదులతో వివిద సంఘాల సామావేశ మందిరాలు, మహిళా భవనం, మౌళిక వసతులు, సీసీ రహదారుల ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, రైతు బందు మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, సోసైటీ చైర్మన్ అంజిరెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు, పాలక వర్గం సభ్యులు పాల్గోన్నారు.

## వాటర్ ట్యాంక్‌ల నిర్మాణానికి భూమి పూజ

**ఎంపిపి అధ్యక్షులు చైతన్య విజయభాస్కర్‌రెడ్డి**


తాగునీటి ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎంపిపి చైతన్య విజయభాస్కర్‌రెడ్డి దృశ్యం

**పుల్కల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పుల్కల్‌తో పాటు మండలంలోని కోదూర్ గ్రామాల్లో తాగునీటి సరఫరా కొరకు వాటర్ ట్యాంక్‌ల నిర్మాణానికి శనివారం ఎంపిపి అధ్యక్షులు చైతన్య విజయభాస్కర్‌రెడ్డి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. పుల్కల్‌లో 90వేల లీటర్ల, కోదూర్‌లో 60వేల లీటర్ల నీటి సామర్థ్యం గల వాటర్ ట్యాంక్‌లను నిర్మించనున్నట్లు ఎంపి వివరించారు. కార్యక్రమాల్లో పుల్కల్, కోదూర్ గ్రామాల సర్పంచ్‌లు శ్రావణ్‌కుమార్, నరసింహారెడ్డి, పుల్కల్ ఎంపిటిసి సభ్యులు శ్రీనివాసచారి, బిఆర్ఎస్ నాయకులు విజయభాస్కర్‌రెడ్డి, పుల్కల్ ఉప సర్పంచ్ నర్సింలు, పుల్కల్ ఏఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, మిషన్ భగీరథ ఏఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందచేత


సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందచేస్తున్న దృశ్యం

**పుల్కల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** ప్రమాదానికి గురైనమండల కేంద్రమైన పుల్కల్ గ్రామానికి చెందిన సాబీర్ మెరుగైన వైద్య చికిత్సలు అందుకునేందుకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం అందచేశారు. అందోల్ శాసన సభ్యులు చంటి క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు సాబీర్‌కు మంజూరైన 36వేల రూపాయల చెక్కును బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాచర్ల విజయకుమార్ బాధిత కుటుంబ సభ్యులకు అందచేశారు. కార్యక్రమంలో పుల్కల్ ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్ చారి, లబ్దిదారులు సాబీర్ తదితరులు ఉన్నారు.

## బాలల పరిరక్షణ కమిటీ సమావేశం

**రామాయంపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :**

రామాయంపేట పట్టణంలోని 12వ వార్డులో శనివారం నాడు అంగన్వాడీ సెంటర్ 12 లో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ చైర్మెన్ స్థానిక కౌన్సిలర్ సరాఫ్ సౌభాగ్య శ్యామ్‌సుందర్ నాయకత్వంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఎస్ఐ 2 రామచంద్ర నాయక్, ఎల్‌సిపివో ఎం.బాలనర్సింలు, డాటా ఎంట్రీ ఆపరేటర్ ఎం. కిరణ్‌కుమార్, ఎఎన్ఎం రమాదేవి, ఆశా వర్కర్ ఎం. పద్మ, అంగన్వాడీ టీచర్ కె. భాగ్యలక్ష్మిలు మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలు ఎలాంటి కూలి పనులకు పంపించకుండా వారిని పాఠశాలల్లో చేర్పించాలని, అలాగే మైనర్ బాలికలకు బాల్య వివాహాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా 18 సంవత్సరాల లోపు బాల, బాలికల కోసం ఈ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ పూర్తి స్థాయిలో కృషి చేస్తామని కమిటీ తీర్మాణం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు హాజరయ్యారు.


బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం


ఆంజనేయ స్వామి దేవాలయానికి విరాళం అందజేస్తున్న మహేష్‌గుప్త

## ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణానికి విరాళం

**శివ్వంపేట, ఫిబ్రవరి25 ప్రభాతవార్త:**

నర్సాపూర్ మండలం చిన్న చింతకుంట గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణానికి గాను జిల్లా పరిషత్ ప్రణాళిక సంఘం సభ్యులు, శివ్వంపేట జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త 40 వేల రూపాయలను విరాళంగా శనివారం స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయంలో అందజేశారు. చిన్న చింతకుంట దేవాలయం నిర్వహణ కమిటీ సభ్యులు మహేష్‌గుప్తను మర్యాదపూర్వకంగా కలిసి దేవాలయం నిర్మాణం విషయం తెలుపగానే స్పందించిన మహేష్‌గుప్త తనవంతుగా ఈ విరాళాన్ని ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్‌గుప్త మాట్లాడుతూ దేవుళ్ల కృపకు పాత్రులు కావాలనే సంకల్పంతో ఈ విరాళాన్ని అందజేసినట్లు విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. అదేవిధంగా శివ్వంపేటకు చెందిన బొద్దుల యాదగిరి అనారోగ్యంతో బాధ పడుతున్నందున అతని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి పి. శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి రాజీపేట పద్మ వెంకటేష్, వార్డు సభ్యులు వంజరి కొండల్, పంబాల సంతోష్, పోచాగౌడ్, కమలయ్యగారి లక్ష్మీనారాయణ, ఇసుగారి శ్రీనివాస్, నాయకులు ముద్దగళ్ల రాజు, ఖదీర్, షేక్ అలీ, అశోక్, గౌరీశంకర్, దావూద్ ఉన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**శివ్వంపేట, ఫిబ్రవరి25 ప్రభాతవార్త:**

నేటి ప్రస్తుత సమాజంలో తనకంటూ దేవుళ్లు కల్పిస్తున్న దీవెనలతో సంపాదించుకున్న అధిక మొత్తం భాగం సంపాదనను ప్రజల కోసం సేవలకు, దేవాలయాల నిర్మాణాలకు, ఆపదలో ఉన్న పేదలను ఆదుకోవడం కోసం ముందుకు వస్తున్న శివ్వంపేట మండల జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్తను మండల ప్రజానీకం సరిలేరు నీకెవ్వరూ అంటూ ప్రశంసిస్తున్నారు. వయస్సులో చిన్నవాడైనా భక్తిభావంతో దేవుళ్ల దీవెనలతో మొదలైన సేవా కార్యక్రమాలతో పాటు ఏగ్రామంలో ఎవరు చనిపోయినా, ఆపదలో ఉన్న వ్యక్తులు ఎవరైనా తక్షణమే స్పందించి అప్పటికప్పుడే చాలా సంవత్సరాల నుండి ఆదుకుంటూ వస్తున్నారు. రాష్ట్రంలోని ప్రముఖులు, మంత్రులతో పాటు మహేష్‌గుప్త అంటే భక్తిభావం, దయాసంకల్పం గల వ్యక్తి అని అంటున్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలోని లేనివిధంగా భూదాతగా నిలిచి అత్యంత శక్తిపీఠంగా పిలవబడే బగళాముఖి దేవాలయం నిర్మించి అనేక రాష్ట్రాల పీఠాధిపతులు, మంత్రులతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గర మహేష్‌గుప్త మంచి పేరు ప్రఖ్యాతలు పొందిన విషయం తెలిసిందే. ఈ ప్రాంతంలోని ఏ గ్రామంలో చూసినా ప్రతి రోజు ఆయన ప్రజలను ఆదుకునే కార్యక్రమాలే కనిపిస్తుం టాయి. రాజకీయంగా కూడా జిల్లా స్థాయిలో మంచి సంబంధాలు ఉన్నాయని పార్టీ వర్గాలు అంటున్నాయి. పార్టీలకు అతీతంగా పేద ప్రజలకు ఆదుకోవడం మహేష్‌గుప్త ప్రత్యేకత అనే చెప్పవచ్చు. మండలంలోని ప్రజాప్రతినిధులతో మహేష్‌గుప్త సన్నిహిత సంబంధాలు ఏర్పరుచుకుంటున్నట్లు తెలుస్తుంది. మహేష్‌గుప్త ఏగ్రామానికి వస్తున్నట్లు సమాచారం తెలిసినా అభిమానులు, ప్రజలు ఎదురుచూస్తున్నారంటే ఆయనకున్న పేరు చెప్పనక్కర్లేదనే చెప్పవచ్చు.

## శుభ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి


పుస్తె మెట్టెలు అందజేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, చింతల వెంకట్రామిరెడ్డి

**శివ్వంపేట, ఫిబ్రవరి25 ప్రభాతవార్త:**

శివ్వంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం జరిగిన శుభ కార్యక్రమాల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి పాల్గొని ఆశీర్వదించడంతో పాటు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. కొంతాన్‌పల్లి గ్రామానికి చెందిన వీరబోయిన రాజయ్య మనుమరావు భూమిక, చెల్లి రమేష్‌ల వివాహానికి హాజరైన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆధ్వర్యం లో పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి తన స్వంత నిధులతో పుస్తె మెట్టెలను బహుకరించడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత పైడి శ్రీధర్‌గుప్తలతో కలిసి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హైదరాబాద్ నగరం లోని బంజారా భవనాన్ని సందర్శించి సంత్ సేవాలాల్ మహారాజ్ చేసిన సేవలను కొనియాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనుల సంక్షేమం కోసం 22 కోట్ల వ్యయంతో బంజారా భవనాన్ని నిర్మించి గిరిజనుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టారని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, చెల్లి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## మర్కుక్‌లో పర్యటించిన జిల్లా విద్యాధికారి


మర్కుక్ ఉన్నత పాఠశాలను పరిశీలిస్తున్న డిఈఓ

**మర్కుక్, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త):** సిద్దిపేట జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి శనివారం మండల పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాలల్లో మన ఊరు మన బడి కార్యక్రమంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మర్కుక్ 10వ తరగతి విద్యార్థుల యొక్క విద్యాబోధన, టైమ్ టేబుల్‌ను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి విద్యార్థులు 10/10 సాధించేవిధంగా కృషి చేయాలని సూచించారు. అనంతరం పాఠశాలలో నిర్మిస్తున్న కిచెన్‌షెడ్, డైనింగ్‌హాల్, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఉదయభాస్కర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, రమణారావు, విద్యాధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చింత ప్రభాకర్ ఆరోగ్యం మెరుగుపడాలని చర్చిలో ప్రార్థనలు

**సదాశివపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతా ప్రభాకర్ ఆరోగ్యం మెరుగుపడాలని పిఎస్ఎంఎల్ కాలనీ చర్చిలో బిఆర్ఎస్ నాయకులు క్రరీ రవి అధ్వర్యంలో శనివారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమాలనికి పురపాలక సంఘం వైస్ చైర్మన్ చింత గోపాల్, పట్టణ పార్టీ అధ్యక్షులు చీలమల్లన్న, కౌన్సిలర్లు, చౌదరి ప్రకాష్, సత్యంగౌడ్, కో ఆప్షన్ సభ్యులు కలింపటేల్‌లు మాట్లాడుతూ అభివృద్ది సేవకుడు చింత ప్రభాకర్ అనారోగ్యం నుండి కోల్కోని మళ్ళీ రాజకీయ ప్రస్థానంలో తనదైన శైలిలో ప్రజలను పార్టీ శ్రేణుల మద్య తిరుగుతూ మరోన్నో ఉన్నత స్థాయి పదవులు చేపట్టాలని ఆ యేసుప్రభును ప్రార్థిస్తున్నామ న్నారు. చర్చి ఫాదర్ జాన్ భాస్కర్ ఉన్నారు.



చర్చిలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఫాదర్ జాన్‌భాస్కర్


బొరంచ నల్లపోచమ్మను దర్శించుకుంటున్న సర్వేశ్వరస్వామి దృశ్యం

## నల్లపోచమ్మను దర్శించుకున్న సర్వేశ్వర స్వామి

**మనూర్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** మండలంలోని బోరంచ గ్రామాల్లో కొలువై ఉన్న నల్ల పోచమ్మ తల్లిని శనివారం సర్వేశ్వరస్వామి దర్శించుకున్నారు. వట్‌పల్లి మండలం దుద్యాల ఆశ్రమ పీఠాధిపతి సర్వేశ్వర స్వామి ఆలయానికి చేరుకోగా ఆలయ మర్యాదలతో స్వామిని ఆహ్వానించగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి సర్వేశ్వరస్వామి మాట్లాడుతూ యువకులు చెడమార్గంలో పయనించకుండా ఆధ్యాత్మికవ వైపు మళ్లి నిత్యంకొంత సమయాన్ని ఆధ్యాత్మికతకు కేటాయించాలన్నారు. ఆరోగ్యం కోసం నిత్యం ఉదయం వాకింగ్ చేయాలని, మనసు ప్రశాంతతకు యోగా చేయాలని సూచించారు. మంచిగా ఆలోచిస్తే శుభాలు కల్గుతాయన్నారు. భక్తి మార్గంతోనే మానవుడికి ముక్తి కల్గుతుందన్నారు. సదా భగవన్ నామస్మరణతో ఉండాలన్నారు. కార్యక్రమంలో నాగయ్య స్వామి, శ్రీకాంత్‌స్వామి, గ్రామస్థులు ఉన్నారు.

## బిడెకన్నె పాఠశాలలో స్వపరిపాలన

**ఝరాసంగం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** మండలంలోని బిడెకన్నె గ్రామంలోని పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వయం పరిపాలన కార్యక్రమాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. చూడముచ్చటైన వస్త్రాలు ధరించి పాఠశాలకు చేరుకోవడంతో పాఠశాలలో పండగ వాతావరనం కానవచ్చింది. తోటి విద్యార్థులకు ఒక రోజుగా ఉపాధ్యాయులుగా మారిన ఉపాధ్యాయులు పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయులుగా వినయ్‌కుమార్, యంఇఒగా తరుణ్, ఉపాధ్యా యులుగా సరిత, ప్రణయ, శిరీష, చేస్నిక, బ్రహరాంభిక, సౌమ్య, వంశీ, మధులత, సుశాంత్ విధులు నిర్వహించారు. ఒక రోజు ఉపాధ్యాయులుగా మారి పాఠశాలను నడిపించిన ఉపాధ్యాయులైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసంత, ఉపాధ్యాయులు యాదుల్లా, జ్యోతిలక్ష్మి, సుజాత, రాజేశ్వరిలను అభినందించారు. ఉత్తమంగా విధులు నిర్వహించిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు.

## రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం తథ్యం

**-మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి విజయపాల్‌రెడ్డి**


బిజెపి భరోసా కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి

**నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** రానున్న శాసన సభ ఎన్నికల్లో భారతీ జనతా పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే, బిజెపి నేత మహారెడ్డి విజయపాల్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన నాగల్‌గిద్దలో శనివారం ప్రజా గోస, బీజేపి భరోసా యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా పార్టీ నాయకులు,కార్యకర్తలను ఉద్దేశించి విజయపాల్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోది ప్రభుత్వం అన్ని రకాలుగా కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మోహన్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ మారుతిరెడ్డి, నాయకులు నిజానంద్‌రెడ్డి, పుండ్లిక్; మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాల్‌కల్‌లో వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** ఈ నెల 26వ తారీఖున జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో దొడ్డి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణ, భూమి పూజా కార్యక్రమాలకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని గొల్లకుర్మ సంఘం నాయకులు సూచించారు. శనివారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో కురుమ సంఘం ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. దొడ్డి కొమరయ్య సమాజానికి చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. కార్యక్రమంలో సంఘం నాయకులు గొల్ల నర్సింలు, పెద్ద గొల్ల జగన్నాథ్, దత్తు, పెద్ద గొల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బాలికల పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు

**జహీరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** మండల లీగల్ సర్వీసెస్ కమిటి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి సూరి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు జువైనైల్ జస్టీస్ యాక్తన్ట, ఫోక్సో చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయమూర్తి సూరి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకమైందని, క్రమ శిక్షణతో ఈ దశను దాటితే భవిష్యత్తు బంగారు మయం కావడం ఖాయమన్నారు. మంచి చెడులపై, విద్యపై, పెద్దల పట్ల గౌరవంగా మసులుకోవడం చేయాలన్నారు. బాలికలపట్ల అగౌనరవంగా ప్రవర్తిస్తే 1098లేదా 100కు కాల్ చేసి, సహాయం అందుకునే అవకాశాలు ఉన్నాయన్నారు. న్యాయ సహాయం కోసం మండల లీగల్ సర్వీసెస్‌ను సంప్రదించవచ్చన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు దత్తాత్రేయరెడ్డి, ఏపిపి సాలోమన్, న్యాయవాదులు మాణెన్న, రఘునందర్‌రెడ్డి, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారా మెడికల్ వలంటీర్లు, ఎస్ఐ అంబాజి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి సూరి కృష్ణ దృశ్యం


నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలుపుతున్న విద్యుత్ ఉద్యోగులు

## విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమిస్తాం

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** టిఎస్‌పిఈ జెఎసి ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని విద్యుత్ సర్కిల్ అఫీస్ ఎదుట జెఎసి చైర్మన్ వీరభద్రయ్య, కన్వీనర్ గంగాధర్‌ల అధ్వర్యంలో రెండో రోజు నల్ల బ్యాడ్జీలతో పెద్దయెత్తున్న నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులకు తక్షణమే పిఆర్‌సి ప్రకటించాలని. ఈపిఎఫ్ టూ జీపిఎఫ్‌తో పాటు ఆర్టీజన్ సమస్యలు పరిష్కరించాలన్నారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించే వరకు దశల వారిగా ఆందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో జెఎసి నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ఎం.ఎస్. హుస్సేన్, పాండరి, బాలకిషన్, చంద్రారెడ్డి, రవిప్రసాద్, స్వామిదాస్, శ్రీధర్‌రెడ్డి, ఖాజకుతుబోద్దీన్, రమేష్ పాల్గొన్నారు.

## నేడు దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కణ

**హాజరు కానున్న మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యేలు,ఎంపిలు**

**సంగారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:**

సంగారెడ్డిలో ఆదివారం దొడ్డి కోమురయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంగారెడ్డిజిల్లా కురుమ సంఘం జిల్లా ప్రధానకార్యాదర్శి దాసుగారి కిష్టయ్య ఒక ప్రకటనలో తెలిపారు. నూతన కలెక్టరేట్ సమీపంలో జరిగే కార్యాక్రమానికి రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్‌రావు,జిల్లాలోని శాసన సభ్యులు, ఎంపిలు, కురుమ సంఘం రాష్ట్రనాయకుల,జిల్లా నాయకులు ప్రముఖులు హజ రవుతారని అన్నారు.జిల్లాలోని కురుమ సంఘం సభ్యులు, సోదరులు అధిక సంఖ్యలో హజరై కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.కురుమ సంఘం భవనం నిర్మాణానికి భూమీ పూజ ఉంటుందని అన్నారు.

## కంటి వైద్య శిబిరం విజయవంతం

**సంగారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:**

జర్నలిస్టులకు సంగారెడ్డిలో శనివారం నిర్వహించిన కంటి వెలుగు ప్రత్యేక వైద్యశిబిరం విజయవంతం అయిందని జిల్లా కలెక్టర్ ఎ.శరత్ అన్నారు. సెయింట్ అందోని డిగ్రీ కళాశాలలో నిర్వహించిన శిబిరంలో 199మంది పాల్గొన్నారని అన్నారు.ఇందులో 43మందికి రీడింగ్ గ్లాసులు, 32మందికి ప్రిస్కిప్షన్ గ్లాసులు ఆర్డర్ చేసినట్లు తెలిపారు. 16మందికి సర్జరీ కోసం సిఫారసు చేసినట్లు తెలిపారు. 108మందికి ఏలాంటి కంటి సమస్యలు లేనట్లు గుర్తించినట్లు ప్రకటనలో తెలిపారు.

## రేణుకా ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

**మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి**

**మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్**


కార్యక్రమంలో పాల్గొన్న సునీతాలక్ష్మారెడ్డి, కూన శ్రీశైలంగౌడ్

**కౌడిపల్లి, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** కౌడిపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన నూతన శ్రీరేణుకా ఎ ల్లమ్మ ఆలయ అభివృ ద్ధిలో భాగంగా ఆలయం వద్ద భక్తులకు నిర్వహించే నిత్యాన్నదాన షెడ్డు నిర్మాణానికి రాష్ట్ర మహిళా కమిషన్‌చైర్ పర్సన్ సునీతారెడ్డి ఆర్థిక సాయం అందించి నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సైతం రేణుకా ఎల్లమ్మ ఆలయం అభివృద్ధికి పెద్ద మొత్తంలో ఆర్థిక సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చంద్రం కృష్ణగౌడ్, లక్ష్మీనారాయణగౌడ్, విశ్రాంతి ఉద్యోగి పుండరీకంగౌడ్ రమేష్ గౌడ్, మనోహర్ గౌడ్, భూమాగౌడ్, చిన్నగౌడ్ పాల్గొన్నారు.

## నేడు బడంపేట జారతకు మంత్రి హరీష్‌రావు రాక

**జహీరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని కోహీర్ మండలంలోని బడంపేట గ్రామంలోని శ్రీ రాచన్నస్వామి, భ్రమరాంబిక మల్లికార్జు నస్వామి జాతర మహోత్సవాలను పురష్కరించుకుని ఈ నెల 26వ తారీఖున రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖా మాత్యులు తన్నీరు హరీష్‌రావు అవుతున్నట్లు అధికార వర్గాలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 9గంటలకు బడంపేట జాతరలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## సిఐటీయును భారీ మెజార్టీతో గెలిపించాలి

**గజ్వేల్, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త):**

రాణే బ్రేక్ లైనింగ్ లిమిటెడ్ పరిశ్రమలో మార్చి 2న జరిగే కార్మిక సంఘ గుర్తింపు ఎన్నికల్లో సిఐటియును భారీ మెజార్టీతో గెలిపించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య పిలుపునిచ్చారు. శనివారం సిఐటియు యూనియన్‌కు కేటాయించిన ఎన్నికల గుర్తు అయిన నక్షత్రం గుర్తును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు చుక్కా రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లికార్జున్‌ల నాయకత్వంలో రాణే పరిశ్రమలో మంచి వేతన ఒప్పందం, మెడిక్లైమ్ పాలసీలు, అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. కార్మికుల సంక్షేమం సిఐటియుతోనే సాధ్యమని, సిఐటియును భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ బిక్షపతి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ బండ్ల స్వామి, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్.నర్సింలు, మల్లయ్య, శివయ్య పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ పంటలతో లాభాలు

**-జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్**

**మర్కుక్, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త):**

రైతులు ఆయిల్‌ఫామ్ పంటలను సాగు చేసుకుంటే పెట్టుబడి తక్కువ, ఆదాయం ఎక్కువగా ఉంటుందని జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని ఇప్పలగూడెం గ్రామ రైతు సంజీవరెడ్డి సాగుచేసిన ఆయిల్‌ఫామ్ తోటను మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంప్రదాయ నూనెగింజల కన్నా ఆయిల్‌ఫామ్ పంట నూనె దిగుబడి 4 నుండి 5 రెట్లు అధికంగా ఉంటుందని, మొక్కలు నాటిన 4 సంవత్సరాల నుండి కాపు మొదలై 30 సంవత్సరాల వరకు నిరంత దిగుబడి ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు. ఆయిల్‌ఫామ్ సాగులో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయిల్‌ఫామ్ సాగుకు డ్రిప్ 90 శాతం రాయితీ, మొక్కలను కూడా రాయితీపై ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ఆయిల్‌ఫామ్ తోటలో అంతర పంటలు కూడా సాగు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్ అధికారి విజయ్, ఏఈఓ విష్ణువర్ధన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.


ఆయిల్‌ఫామ్ తోటను పరిశీలిస్తున్న దృశ్యం

IN THE COURT OF THE HON'BLE III ADDL. DIST. JUDGE, AT SANGAREDDY
I.A.No. 653 OF 2022
IN
O.S.No. 187 OF 2017
Between:
S. Yadamma ...Petitioner/Plaintiff
AND
Jonnada Lingamma @ Mukkera Lingamma & others. ...Respondents/Defendants
To
1. Sri Orsu Saidulu S/o Orsu Venkulu, Aged about 40 years, (D-10)
2. Sri Orsu Veeraiah S/o Orsu Venkulu, Aged about 35 years, Occ: Business, (D-11)
Both are R/o Srinivasnagar Colony, Ramachandrapuram (M), Sangareddy Dist.
NOTICE
Whereas the Plaintiff filed the above case against you. The case is posted on 02.03.2023 for your appearance before the said court on the said date at 10.30 a.m. if you fails to appear on the said date and time before the said court the case will be decided as per law.
//By Order of the Court//
Sd/- K. KRISHNA RAO, CH. RAJ KUMAR
Advocates, Sangareddy

## భిక్షాటన చేస్తూ పంచాయతీ కార్మికుల నిరసన

**కొల్చారం, ఫిబ్రవరి25 ప్రభాతవార్త:**
కొల్చారం మండల పరిధిలోని ఎనగండ్ల, దుంపలకుంట్ల గ్రామాలలో పంచాయితీ కార్మికులు శనివారం వినూత్న రీతిలో నిరసన తెలిపారు. గత మూడు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు ఎదుర్కుంటున్న పంచాయితీ కార్మికులు వివిధ దుకాణాల్లో భిక్షాటన చేసి నిరసన తెలిపారు. మూడు నెలలుగా జీతాలు రాక అప్పులు పాలవుతున్నామని, కుటుంబ పోషణ భారంగా మారిందన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం బకాయిలు చెల్లించి ప్రతి నెలా ఐదవ తేదీలోగా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## ఖదీర్ ఖాన్ మృతిపై విచారణకై 27న జాతీయ మైనార్టీ కమిషన్ మెంబర్ రాక


విలేకరులతో మాట్లాడుతున్న డాక్టర్ కిరణ్ కుమార్

**మెదక్ రూరల్, ఫిబ్రవరి25 ప్రభాతవార్త:**
ఇటీవల మెదక్ పట్టణంలోని పిట్లంబేస్ నివాసి ఖాదీర్ ఖాన్ అనుమానాస్పద మృతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్పీ, కలెక్టర్ల ద్వారా మృతుడిపై జరిగిన సంఘటనను విచారణ చేయడానికి జాతీయ మైనార్టీ కమీషన్ సభ్యురాలు కుమారి సయ్యద్ షాహజాది సోమవారం మెదక్ పట్టణానికి వస్తున్నారని జాతీయ మైనార్టీ కమీషన్ ఎక్స్‌పర్ట్ ప్యానెల్ మెంబర్ డాక్టర్ కిరణ్ కుమార్ చెప్పారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో కమీషన్ సభ్యురాలు మెదక్‌కు రాక సందర్భంగా ఇక్కడి ఏర్పాట్లను, ప్రోటోకాల్, వసతిని పర్యవేక్షించేందుకు ముందుగా తాను వచ్చినట్లు తెలిపారు. కమీషన్ సభ్యులు షాహజాది సోమవారం ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్, ఎస్పీతో కలిసి ఖాదీర్ ఖాన్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తారని, మధ్యాహ్నం 3 గంటలకు సీఎస్ఐ చర్చిని సదర్శించి బిషన్ నుండి ఆశీర్వాదం తీసుకుంటారని, అనంతరం క్రిస్టియన్ మైనార్టీవారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన తెలిపారు. పట్టణంలోని మైనార్టీ పాఠశాలను డాక్టర్ కిరణ్ కుమార్ జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ జమ్లా నాయక్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం విద్యార్థినిలతో మాట్లాడారు.

## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు దేశానికి ఆదర్శం

**ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**


లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్సీ, ఎఫ్‌డిసి చైర్మన్

**మర్కుక్, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త):**
కెసిఆర్ ప్రభుత్వం హయాంలో అమలుచేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ముఖ్యమంత్రి కెసిఆర్ పేద కుటుంబాల ఆడబిడ్డలకు వివాహ కానుకగా అందజేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ ఆర్థిక భరోసా కల్పిస్తుందని రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 59 మంది కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ లబ్ధిదారములకు చెక్కులను శనివారం ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రంలతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్యాణలక్ష్మితో పేద కుటుంబాలకు ఎంతగానో భరోసాగా నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మర్కుక్ కరుణాకర్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, సర్పంచ్‌లు భాస్కర్, భాగ్యబిక్షపతి, ప్రసన్న సుధాకర్‌రెడ్డి, మంజుల నర్సింలు, గాయత్రి బాల్‌నర్సయ్య, బిఆర్ఎస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## దుబ్బాక పట్టణాభివృద్ధి కేవలం బిఆర్ఎస్‌తోనే సాధ్యం

**మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి**

**దుబ్బాక, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** దుబ్బాక మున్సిపల్ కార్యలయంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ గన్నె వనితభూంరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి, వైస్ ఛైర్ పర్సన్ అధికం సుగుణబాలకిషన్ గౌడ్, వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు హజరైయారు. ఈ సమావేశంలో 29 ఎజెండా అంశాలను కౌన్సిల్ ఆమోదించనైంది. ఈ సందర్భంగా ఎంపి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దుబ్బాక పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. దుబ్బాక అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. దుబ్బాక పట్టణానికి తెలంగాణ సర్కార్ 20 కోట్లు కేటాయింగా అధనంగా మరిన్ని నిధులు దుబ్బాక పట్టణాబివృద్ధికి తీసుకువచ్చె విధంగా కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం అందిస్తున్న నిధులతో వార్డులను అభివృద్ది చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## పత్తి రైతులను ప్రభుత్వమే అదుకోవాలి

**బెజ్జంకి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**
పత్తి రైతులను రూ.12 వేల మద్దతు ధర చెల్లించి ప్రభుత్వమే అదుకోవాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. అధిక వర్షాల కారణంగా ఈ యేడు పత్తి దిగుబడి బాగా తగ్గిందని అరుగాలం కష్టపడి సాగు చేసిన పత్తిని విక్రయించుకుందామంటే దళారుల చేతివాటంతో క్వింటాల్‌కు రూ. 7 వేలు మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తి ధర రూ.12 వేలు ఉండగా దళారులు, మార్కెట్ యజమానులు కుమ్మకై రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. తక్షణమే సీసీఐ జోక్యం చేసుకుని రూ.12 వేల మద్దతు ధరతో పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ నాయకులు బొమ్మిడి సాయికృష్ణ, దుగ్యాని తిరుపతి, శ్రీనివాస్, మొగిలి, సంతోష్, చంద్రం, మహేందర్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌విఎం ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

**ములుగు, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త):**
ములుగు మండలంలోని ఆర్‌విఎం ఆసుపత్రిలో గుమ్మడిదల గ్రామానికి చెందిన జిన్నారం హారిక(12) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఎన్ని ఆసుపత్రుల్లో చికిత్స పొందినా ఆరోగ్యం నయం కాలేదు. దీంతో ఆర్‌విఎం ఆసుపత్రిలో చేర్పించగా హారికకు ఆసుపత్రి వైద్యులు పరీక్షలు నిర్వహించి హారిక కడుపులో వెంట్రుకల కట్ట ఉందని నిర్ధారించి శనివారం వైద్యులు శ్రీనివాస్, కార్తిక్, మురళీకృష్ణ, వంశీలు ఆపరేషన్ చేసి పొత్తికడుపులో వెంట్రుకల కట్టను తొలగించి హారిక ప్రాణాన్ని కాపాడారు. హారిక తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇట్టి ఆపరేషన్‌కు ఎలాంటి డబ్బులు తీసుకోకుండా ఉచితంగా ఆపరేషన్ చేసి కూతురు ప్రాణాన్ని కాపాడారని, ఈ సందర్భంగా ఆర్‌విఎం ఆసుపత్రి యాజమాన్యానికి, వైద్యులకు ధన్యవాదాలు తెలిపారు.


విద్యాధికారి రాధాకిషన్‌కు పూల మొక్కను అందజేస్తున్న టీపటీఎఫ్ నాయకులు

## నూతన జిల్లా విద్యాధికారిని ఆహ్వానించిన టీపీటీఎఫ్ జిల్లా శాఖ

**కొల్చారం, ఫిబ్రవరి25 ప్రభాతవార్త:**
నూతనంగా మెదక్ జిల్లాకు విచ్చేసిన విద్యాధికారి డాక్టర్ రాధాకిషన్‌ను టీపీటీఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు వి. సంగయ్య, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె. యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు ఎం. గోపాల్, బి. యాదగిరి, జిల్లా కార్యదర్శులు ఎండి. నజీరుద్దీన్, కొమ్ము శ్రీనివాస్, భాగ్యలక్ష్మి, దేవిసింగ్, రాష్ట్ర కౌన్సిలర్ డి. హీరా లాల్, నాయకులు ప్రవీణ్, అశోక్ తదితరులు కలిసి ఉపాధ్యాయ దర్శిని, పూల చెట్లతో ఆహ్వానించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా విద్యాధికారి రాధా కిషన్ మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయుల సహకారం ఎంతో అవసరం అన్నారు. ఉపాధ్యాయులు కష్టపడి పని చేస్తేనే ఫలితాలు బాగా వస్తాయని, పదో తరగతి విద్యార్థుల కొరకు ప్రత్యేక శ్రద్ధ వహించి ఉత్తీర్ణతలో రాష్ట్రంలో ముందు ఉండేటట్లు చూడాలన్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా విద్యాధికారి రాధాకిషన్‌ను టీపటీఎఫ్ జిల్లా పక్షాన శుభాభి వందనాలు తెలియజేశారు. మంచి విద్యా లక్ష్యాన్ని సాధించడంలో, పేద పిల్లల చదువను మెరుగుపరచడంలో టీపీటీఎఫ్ ముందంజలో ఉంటూ పూర్తి సహకారం అందిస్తుందని జిల్లా అధ్యక్షులు వి. సంగయ్య తెలియజేశారు.

## దొడ్డి కొమురయ్య కురుమ విగ్రహావిష్కరణకు రావాలి


ఆహ్వాన పత్రికను అందజేస్తున్న దృశ్యం

**కొల్చారం, ఫిబ్రవరి25 ప్రభాతవార్త:**
సంగారెడ్డి పట్టణంలో దొడ్డి కొమురయ్య కురుమ విగ్రహావిష్కరణ, సంగారెడ్డి జిల్లా కురుమ సంఘం భవనం నిర్మాణానికి భూమిపూజకు హాజరు కావాలని శనివారం మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాకె విఠల్ కురుమ ఆధ్వర్యంలో కొల్చారం మండల అధ్యక్షులు మాణయ్య కురుమకు ఆహ్వాన పత్రికను అందజేశారు ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు బోర్డు చైర్మన్ కోరె ఎల్లయ్య, డాకె విఠల్ కురుమ, జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల అధ్యక్షులు మాణయ్య, బైకరి శ్రీకాంత్ కురుమ, మండల యూత్ ప్రెసిడెంట్, సాతెల్లి లక్ష్మయ్య, గ్రామ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసికోల్లాసానికి, శారీరక దృఢత్వానికి దోహదం

**కొల్చారం, ఫిబ్రవరి25 ప్రభాతవార్త:**
క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతో దోహదపడతాయని కొల్చారం ఎస్ఐ సార శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ కొల్చారం మండల యవజన విభాగం అధ్యక్షులు తునకపల్లి సంతోష్‌రావు, బీఆర్ఎస్ యువ నాయకులు రవితేజారెడ్డి, కౌడిపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లుగారి శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. కొల్చారం మండలం పైతర గ్రామంలో టీటీపీఎస్ ప్రీమియర్ లీగ్ సీజన్ వన్ పోటీలను ప్రారంభించారు. కొల్చారం మండలం పైతర ఎంపీటీసీ పరిధిలోని తుక్కాపూర్, కోనాపూర్, పైతర గ్రామాలతో కలిసి టీటీపీఎల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలను నిర్వహించారు. ఈ క్రికెట్ పోటీలకు ప్రైజ్ మనీ, బహుమతులను కోనాపూర్ గ్రామానికి చెందిన తునకపల్లి సంతోష్‌రావు, పైతర గ్రామానికి చెందిన యాబన్నఆరి రవితేజారెడ్డిలు అందజేయనున్నారు. ఈ కార్యక్రమానికి కొల్చారం ఎస్ఐ సార శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల యువజన విభాగం అధ్యక్షులు సంతోష్‌రావు, యువ నాయకులు రవితేజారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లుగారి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ ఎల్లయ్యలతో కలిసి క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. అంతకుముందు 10 క్రికెట్ టీమ్ జట్లకు 10 మంది స్పాన్సర్స్ అందజేసిన టీషర్ట్‌లను అందజేశారు. ఈ సందరర్భంగా వారు మాట్లడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతో దోహదపడతాయని, క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని అన్నారు. అనంతరం ఎస్ఐ సారా శ్రీనివాస్‌గౌడ్‌ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎల్లయ్య, సర్పంచి రమేష్, రవితేజారెడ్డి, కోనాపూర్ సంతోషం, నాయకులు ఎల్లేశం, పశుపతి, రంగంపేట సొసైటీ వైస్ చైర్మన్ మోత్కు మల్లేశం, షాదుల్లా, బీఆర్ఎస్ నాయకులు శివ్వప్పగారి శ్రీశైలం, షాదుల్లా, సర్పంచి వెల్మకన్నె సంతోష ఎల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పాలన దినోత్సవం


ఉపాధ్యాయులైన విద్యార్థులు

**కొల్చారం, ఫిబ్రవరి25 ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలో ప్రభుత్వ ఉర్దూ మీడియం ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకకు పాఠాలు బోధించారు. జిల్లా విద్యాధికారిగా, మండల విద్యాధికారిగా, ప్రధానోపాధ్యాయులుగా, ఉపాధ్యాయులుగా విద్యార్థులు మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి శభాష్ అనిపించుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నసీరోద్దీన్ బహుమతులను అందజేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు నసీరోద్దీన్ మాట్లడుతూ ఇదే స్ఫూర్తితో విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖదీర్, ఇసాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టులు ఉన్న సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయి

**కాళేశ్వరం ఈఈ కార్యాలయం ఎదుట ఆందోళన**

**చిన్నకోడూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :**
జిల్లాలో ఉన్న రంగనాయకసాగర్, అన్నపూర్ణ సాగర్‌లను అగమేఘాల మీద ప్రారంభించిన మంత్రి హరీష్‌రావు చెరువులకు, కుంటలకు కాలువలను తవ్వడం మరిచారని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ అరోపిచారు. శనివారం మండల పరిధిలోని చంద్లాపూర్ కాళేశ్వరం ప్రాజెక్టు ఈఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చెరువు, కుంటలకు నీటిని విడుదల చేసేలా కాలువలు లేకపోవడంతో ప్రాజెక్టులు ఉన్నా ఎలాంటి ఫలితం లేదన్నారు. ప్రాజెక్టు పూర్తి చేసి 5 యేండ్లు గడిచిపోతున్న సిద్దిపేట నియోజకవర్గంలోని అన్ని చెరువు, కుంటలకు నీరువ్వకపోవడంతో రైతులపై మంత్రి హరీష్‌రావుకు ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందన్నారు. ప్రాజెక్టులు ఉన్న సాగు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పంటకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మీసం మహేందర్, ఉడుత జయంత్, గణేష్, సందబోయిన పర్శరాములు, మీసం రాజు,ఉడుత వేణు, రాజు, కొమురయ్య, బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఉచితంగా రేషన్ బియ్యం అందిస్తున్న ఘనత ప్రధాని మోడీదే

**చిన్నకోడూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గోనెపల్లి, ఇబ్రహీంనగర్ గ్రామాలలో శనివారం శక్తి కేంద్ర కార్నర్ సమావేశాలు గ్రామాల బూత్ అధ్యక్షుల అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పిట్ల పర్శరాములు మాట్లాడుతూ పేద ప్రజలకు కరోనా సమయం నుంచి నేటి వరకు రేషన్ షాపుల ద్వారా ఉచితంగా కిలలో బియ్యం అందిస్తున్న ఘనత ప్రధాని మోడీదేనని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

## భూసేకరణ, సర్వే పనులను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**మెదక్ అర్బన్, ఫిబ్రవరి25 ప్రభాతవార్త:**
జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ 13, రామాయంపేట కెనాల్ పనులకు సంబంధించి భూసేకరణ, సర్వే పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కాళేశ్వరం ప్రాజెక్టు పనుల పురోగతి, భూసేకరన; 13వ ప్యాకేజీ, రామాయంపేట, శంకరంపేట కెనాల్ పనుల కు సంబంధించి అనదపు కలెక్టర్ రమేష్‌తో కలిసి నీటి పారుదల, రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, ఏజెన్సీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ డిస్ట్రిబ్యూటరీ కాలువ నిర్మాణానికి సంబంధించి భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రధానంగా రామాయంపేట కాలువకు సంబంధించి భూసేకరణ పనులు, చిన్నశంకరంపేటకు సంబంధించి డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానిఇకి పెగ్ మార్కింగ్ వెంటనే పూర్తి చేయా లని ఆదేశించారు. భూసేకరణకు సంబంధించి అవార్డు పాసైన వాటికి నిధులు మంజూరు చేయాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టు జలాలు సాగు నీటిని అందించేందుకు గాను కాలువల నిర్మాణానికి వీలైనంత త్వరగా భూసేకరణ చేయాలన్నారు. సర్వే టీమ్‌లు ఏర్పాటు చేసి వారం రోజుల్లోగా పనులు పూర్తి చేయాలని సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారిని ఆదేశించారు. ఏజెన్సీలు కూడా పనుల ఏగవంతానికి స్వతహాగా సర్వే టీమ్ తెచ్చుకొని మా అధికారుల సమన్వయంతో సర్వే పూర్తి చేసే పెగ్ మార్కింగ్‌తో పాటు డీజీఆర్ఎస్ చేయాలని సూచించారు. కొండపోచమ్మ జలాయశం నుండి ఈ యాసంగిలో రామాయంపేట, చిన్నశంకరంపేట మండలాలలోని కొన్ని ఎకరాలకైనా నీరందించేలా కృసి చేయాలని ఏజెన్సీలను కోరారు. ఈ సమావేశంలో నీటి పారుదల ఎస్ఈ యేసయ్య, ఈఈ శ్రీనివాస్‌రావు, డీఈఈ శ్రీనివాస్‌రెడ్డి, గజ్వేల్ ఎస్ఈ వేణు, ఈఈ నారాయణరావు, ఆర్డీవోలు సాయిరాం, శ్యాప్రకాష్, డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ సర్వే శశికుమార్, జిల్లా అటవీ అధికారి రవి ప్రసాద్, తహాశీల్దార్లు, కలెక్టరేట్ సూపరింటిండెంట్ బలరాం, ఏజెన్సీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అందరు పాటుపడాలి

**అదనపు జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్**

నర్సాపూర్, ఫిబ్రవరి 25 .ప్రభాతవార్త:.
మున్సిపాలిటీ పాలక వర్గం అధికారులు కలిసి కట్టుగా ఉండి నర్సాపూర్ మున్సిపాలిటని అభివృద్ధికి పాటుపడాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు శనివారం నర్సాపూర్‌లోని మున్సిపాలిటీ కార్యాలయంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ అధ్యక్షతనలో మున్సిఫల్ 2023, 24 వార్షిక బడ్జెట్ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్‌ప్రతిమా సింగ్ హాజరయ్యారు. నర్సాపూర్ మున్సిపల్ వార్షిక బడ్జెట్ 2023, 24 సవరించిన బడ్జెట్ 2022, 23 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టడం జరిగింది. ఆదాయ వ్యయాల సంగ్రహన పద్దులను మున్సిపల్ అకౌంటెంట్ వెంకట్‌రావు పాలక వర్గ సభ్యులకు చదివి వినిపించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి అంచనా వేసిన ఆదాయం 1430 లక్షలు కాగా సాదారణ నిధుల ద్వార 624. 06 లక్షలు ఈ రెండింటి మొత్తం ఆదాయ బడ్జెట్ 2077. 56 లక్షలు అయితే బడ్జెట్ అంచనా వ్యయం 2073.40 లక్షలు కాగా మిగులు బడ్జెట్ 4.16 లక్షలుగా బడ్జెట్ ను ఆమోదించడం జరిగింది.ఈ బడ్జెట్ లో చార్జిడ్ వ్యయం 420.91 లక్షలు, నిర్వహణ వ్యయం 95.65 లక్షలు, పట్టణాభివృద్ధి కోసం 103. 34 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. ఈ మేరకు మున్సిఫల్ సాదారణ వ్యయంలో619. 09 ఖర్చుల నిమిత్తం కేటాయించబడిందని తెలిపారు. మున్సిఫల్ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు కూడ ఈ బడ్జెట్ లో నిధులు కేటాయించారు. ఈ మున్సిఫల్ వార్షిక బడ్జెట్ సమావేశంలో మున్సిపల్ పాలక వర్గం సభ్యులు అందరు ఆమోదించి తీర్మానించారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ కమీషనర్ వెంకట్ గోపాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, కౌన్సిలర్లు అశోక్‌గౌడ్, లతరమేశ్‌యాదవ్, ఇస్రత్ సిద్ధిఖీ, ఎరుకలి యాదగిరి, సంగసాని సురేశ్, రుక్కమ్మ ,పంబళ్ళ రాంచందర్. సునీతాబాల్‌రెడ్డి, బుచ్చేష్‌యాదవ్, గోద రాజెందర్, లక్ష్మినాగేశ్,సరితా ఆంజనేయులుగౌడ్, పంబళ్ళ లలితబిక్షపతి . మున్సిపల్ మేనేజర్ మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

## జల హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం

**నర్సాపూర్, ఫిబ్రవరి 25 .ప్రభాతవార్త:.**
నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలో శనివారం పురస్కరించుకొని శ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు కొమ్ము శ్రీశైలంయాదవ్ దంపతులు, నర్సాపూర్ పట్టణానికి చెందిన మూడు మార్వాడి కుటుంబాల దంపతులు మరియు భక్తులు భక్తి శ్రద్దలతో నియమ నిష్టలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళ అధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన జలాంజనేయస్వామికి జలాబిషేకం,పంచామృతాబిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈమేరకు మధ్యాహ్నం అన్నదాతలు కొమ్ము శ్రీశైలంయాదవ్ దంపతులు, నర్సాపూర్ పట్టణానికి చెందిన మూడు మార్వాడి కుటుంబాల దంపతులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలోఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళు, ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి, అన్నదాతలు కొమ్ము శ్రీశైలంయాదవ్ దంపతులు, నర్సాపూర్ పట్టణానికి చెందిన మూడు మార్వాడి కుటుంబాల దంపతులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

**నర్సాపూర్, ఫిబ్రవరి 25.ప్రభాతవార్త:.**
నర్సాపూర్ మండల పరిదిలోని చిన్నచింతకుంటలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి శివ్వంపేట జడ్‌పిటీసీ మహేశ్‌గుప్త తన వంతు సహాయంగా 40 వేల రూపాయిల విరాళాన్ని ప్రకటించారు. ఈ మేరకు శనివారం ఇట్టి డబ్బులను దాత శివ్వంవపేట జడ్‌పిటీసీ మహేశ్‌గుప్త చేతుల మీదుగా చిన్నచింతకుంట గ్రామ సర్పంచ్ బుర్ర సురేశ్‌గౌడ్ తో పాటు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా చిన్నచింతకుంట గ్రామ సర్పంచ్ బుర్ర సురేశ్‌గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు దాత మహేశ్‌గుప్తకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో శివ్వంవపేట సర్పంచ్ పత్రాల శ్రీనివాస్‌డ్, చిన్నచింతకంట సర్పంచ్ బుర్ర సురేశ్‌గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తయితే కోహెడ మండలం బాగుపడుతుంది

**మంత్రి తన్నీరు హరీష్‌రావు**

**కోహెడ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తయితే కోహెడ మండలం బాగుపడుతుందని..మీ పొలం వాకిట్లోకి సాగునీరు వచ్చి చేరుతుందని..మరికొన్ని రోజులలో అ కల సాకారం కానుందని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని కోహెడలో శనివారం గ్రామ పంచాయతీ దుకాణ సముదాయం, బస్ షెల్టర్‌ను ప్రారంభించి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడారు. రైతులు అయిల్‌ఫామ్ తోటలపై దృష్టి సారించాలన్నారు. అయిల్‌ఫామ్ తోటల సాగుతో అధిక లాభాలు ఉన్నాయన్నారు. వీఏవోలకు ప్రభుత్వం త్వరలోనే శుభవార్త తెలియజేస్తుందన్నారు. కోహెడ అసుపత్రిని మరింత బలోపేతం చేయడంతో పాటు అదనంగా నెలలోపు 108 మంజూరు చేయిస్తానని తెలిపారు. నెలలోపు కోహెడ నుంచి సముద్రాల వరకూ డబుల్ రోడ్డు రహదారికి నిధులు మంజూరు చేస్తామన్నారు. మార్చిలోపు వడ్డీ లేని రుణాలు మాఫీ చేస్తామన్నారు. కెసిఆర్ కిట్ తరహాలో గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్లు రెండు దఫాలుగా ఉగాది పండుగ తర్వాత ప్రారంభిస్తామన్నారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, హుస్నాబాద్ ఎమ్మెల్యే వోడితల సతీష్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ తదితరులు మాట్లాడారు. అనంతరం రూ.20 లక్షలతో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం, రూ. ఒక కోటీ 20 లక్షలతో నిర్మించతలపెట్టి ప్యాక్స్ భవన నిర్మాణానికి అయన శంకుస్థాపన చేశారు. అయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అధికారులు కొక్కుల కీర్తి సురేష్, పెర్యాల నవ్య దేవేందర్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ పెర్యాల దేవేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంబించి మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

## ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పోరేట్ వైద్యం

**మంత్రి తన్నీరు హరీష్‌రావు**

**హుస్నాబాద్‌రూరల్, ఫిబ్రవరి25, ప్రభాతవార్త**
పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పోరేట్ వైద్యం ఉచితంగా అందిస్తున్నామని రాష్ట్ర ఆర్థిక ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు.శనివారం రోజున హుస్నాబాద్ మండలంలోని మీర్జాపూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్,హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌తో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీర్జాపూర్ గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వచ్చిందంటే ఎమ్మెల్యే సతీష్‌కుమార్ పట్టుదల వల్లే వచ్చి ందన్నారు.రూ 2కోట్లతో గ్రామంలో ఈ ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కేంద్రం ద్వార ఈ ప్రాంత ప్రజలకు మంచి వైద్య సేవలు అందుతాయన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి హరీష్‌రావుకు ఆ గ్రామ సర్పంచ్ తరాల లతమహేందర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం భవన ం మంజూరు,బిటి రోడ్లు కావాలని వినతి పత్రాన్ని అందించగా ముదిరాజ్ భవన నిర్మాణం కోసం వెంటనే రూ 10లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.త్వరలోనే గ్రామానికి బిటీ రోడ్లు సైతం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అడిగినే వెంటనే ముదిరాజ్ భవనానికి నిధులు మంజూరు చేసిన మంత్రి హరీష్‌రావు,ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌లకు గ్రామ సర్పంచ్ లతమహేందర్,ఎంపిపి లకావత్ మానససుభాష్‌లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పి చైర్‌పర్సన్ రోజాశర్మ,వైస్ చైర్మెన్ రాయిరెడ్డి రాజారెడ్డి,ఎంపిపి మానససుభాష్,వంగరామయ్యపల్లి సర్పంచ్ వంగ విజయలక్ష్మి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంగ వెంకటరామిరెడ్డి,డిప్యూటి డిఎం అండ్‌హెచ్‌వో కస్తూరి సౌమ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

**వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు**

**కొండపాక, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**
కొండపాక మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టులు శనివారం ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి ఇచ్చిన మాట ప్రకారం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పట్ట సర్టిపికెట్లను గతంలో అందించారు. అనంతరం ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధుల సహకరంతో ఇటివల్ల ఇండ్ల స్థలాలను పొందారు. ఈ సందర్భంగా మంత్రికి పూల మొక్కను అందించి, శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ ్ఞతలు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇండ్ల స్థలాలు పొందిన జర్నలిస్టుల ఇండ్ల నిర్మాణాల కోసం ప్రభుత ్వం నుండి సహాయ సహకారాలను అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ఎంపిటిసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, రైతు బంధు మండల కో అర్డినేటర్ ర్యాగల దుర్గయ్య , జర్నలిస్టులు చిలుముల వెంకటేష్, వడ్లకొండ శ్రీనివాస్, అంకిళ్ల కనకారెడ్డి, నిమ్మ నర్సింహ్మారెడ్డి, జంజిరపు సంజీవ్, పాలడుగు బాల్‌రెడ్డి, వడ్లకొండ సాగర్, గొనె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధికి కృషి : కౌన్సిలర్ దేమె యాదగిరి

**రామాయంపేట మున్సిపాలిటీ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :**
రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు అభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తున్నట్లు వార్డు కౌన్సిలర్ దేమె యాదగిరి తెలిపారు. శనివారం నాడు వార్డులో టియుఐఎఫ్‌డిసి నిధులు రూ.25 లక్షలతో సీసీ రోడ్డు, మురికి కాలువల నిర్మాణ, ఫ్లోరింగు పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు పరిధిలో అన్ని వీధిలలో సీసీ రోడ్ల నిర్మాణం, మురికికాలువల నిర్మాణం చేపడతామన్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో వార్డును ముందుకు తీసుకెళ్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మంజీరా విద్యాలయంలో స్వయంపాలన దినోత్సవం

**రామాయంపేట మున్సిపాలిటీ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :**
రామాయంపేట పట్టణంలోని మంజీరా విద్యాలయంలో శనివారం నాడు విద్యార్థిని, విద్యార్థులు స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బాగంగా పాఠశాల 9వ తరగతి విద్యార్థిని, విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులాగా విధులు నిర్వహించారు. హెడ్‌మాస్టర్‌గా జె. హరిణి, డీఈవోగా సాయిచంద్ర, ఎంఈవోగా మధులిక వ్యవహరించారు. విద్యార్థిని, విద్యార్థులు వారి యొక్క అనుభవాలను స్వయంగా చెప్పడం జరిగింది. ఉపాధ్యాయులు ఏవిధంగా బోధిస్తారు విద్యార్థులు సహకారం లేకపోతే ఏవిధంగా ఉంటుంది అనేది వాళ్ల ఈరోజు నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పుట్టి సురేష్ కుమార్, కరస్పాండెంట్ జితేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు వాసవి, రామ్‌రెడ్డి, జయప్రకాష్, భవాని, సుధాకర్, శ్రీనివాస్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## దంతేపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**రామాయంపేట మున్సిపాలిటీ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :**
రామాయంపేట మండల పరిధిలోని దంతేపల్లిలో శనివారం నాడు గ్రామ సర్పంచ్ సురేష్ సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్ఈజిఎస్ పథకంలో బాగంగా 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. గ్రామంలో అన్ని వార్డులలో రోడ్డు పూర్తి చేస్తామని ఆయన వెల్లడించారు. ఉప సర్పంచ్, ఎంపిటీసీ బుజ్జి దేవేందర్, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు గొల్ల నారాయణ, మరియు ముఖ్య కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఐఏఎస్ వెంకటనర్సింహ్మారెడ్డిని పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త):**
జగదేవ్‌పూర్ మండలకేంద్రానికి చెందిన ఐఏఎస్ వెంకటనర్సింహ్మారెడ్డి మాతృమూర్తి జానాబాయ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శనివారం వెంకటనర్సింహ్మారెడ్డితో పాటు వారి కుటుంబాన్ని పరామర్శించి జానాబాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించి మనోధైర్యాన్ని కల్పించారు. మంత్రి వెంట ఎంపిపి బాలేషంగౌడ్, జెడ్‌పిటిసి వంటేరు సుధాకర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ కొత్త లక్ష్మిశ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, జిల్లా పంచాయతీ అధికారిణి దేవకిదేవి, గజ్వేల్ డివిజనల్ పంచాయతీ అధికారిణి వేదవతి, ఎంపిడిఓ శ్రీనివాస్‌వర్మ, నాచారం ఆలయ డైరెక్టర్, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు బుద్ద నాగరాజు తదితరులు ఉన్నారు.


జానాబాయ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం